క్లుప్తంగా

ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు

సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తుందని జిల్లా యువజన, క్రీడల అధికారి ఆజ్మీరా రాందాస్ మంగళవారం తెలిపారు. 2025–26 సంవత్సరానికి ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని, ఆసక్తిగల క్రీడాకారులు సెప్టెంబర్ 6న సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అథ్లెటిక్స్‌తో పాటు మొత్తం 19 రకాల క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. జిల్లా యువజన, క్రీడా శాఖ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 80747 92123, 75692 07411 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

యూరియా అందించండి


ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

ముస్తాబాద్: రైతులకు సకాలంలో యూరియా అందించి ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. ముస్తాబాద్‌లో యూరియా కొరతపై సీపీఐ నాయకులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా యూరియా కోసం రైతులు పాట్లు పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. సీపీఐ నాయకులు మంత్రి చంద్రం, నర్సయ్య, బుజ్జయ్య, బాలయ్య, రాజు, కిషన్, బాబు, దేవయ్య, మహేశ్, చంద్రం, మల్లేశ్, సత్యం, శ్రీను, నాంపెల్లి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యం


మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్ గౌడ్

ఇల్లంతకుంట: ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తుందని మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గాలిపెల్లి హైస్కూల్ గ్రౌండ్‌లో మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం పావని, వ్యాయామ ఉపాధ్యాయులు సంపత్ రావు, సాన బాబు, సాబీర్, రాజు, రాధా రాణి, శ్రావణ్, మామిడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానం రద్దుచేయాలి


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్నకార్మికులు

ముస్తాబాద్: గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలపరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు మంగళవారం నిరసన చేపట్టారు. పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. ఈమేరకు ఎంపీడీవో లచ్చాలుకు వినతి పత్రం అందజేశారు. కార్మికులు బాలమల్లు, కిషన్, పోషరాములు, లక్ష్మణ్, రాజు, విజయ, అశోక్, భారతమ్మ, సత్యం, శ్రీను తదితరులున్నారు.
తంగళ్లపల్లి: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ తంగళ్లపల్లి పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు అందించాలన్నారు. పెండింగ్ వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.
వీర్నపల్లి: మండలంలోని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో బీరయ్యకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించడంతో తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇక్కడ శ్రీనివాస్, రాజయ్య, నర్సయ్య, రాజు, రమేశ్, రాజవ్వ కార్మికులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నేతపై ఫిర్యాదు

ముస్తాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ నాయకుడిపై ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి తెలిపారు. సీఎంను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి, ఇరువర్గాలను రెచ్చగొట్టిన లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

- మండలకేంద్రంలో రోడ్డుకిరువైపులా పూర్తి కాని సీసీ రోడ్డు పనులు
- రాకపోకలకు వాహనదారుల ఇబ్బంది
- త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి


ఇల్లంతకుంటలో అసంపూర్తిగా సీసీరోడ్డు పనులు

ఇల్లంతకుంట: సీసీ రోడ్డు పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా సగం పనులే పూర్తి కావడంతో వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ బైపాస్ రోడ్డు డివైడర్‌కు ఇరువైపులా బీటీ రోడ్డును కలుపుకొని సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఉపాధిహామీ నిధులు రూ.50లక్షలు మంజూరయ్యాయి. వివేకానంద చౌరస్తా నుంచి ఎస్సీకాలనీ వరకు డివైడర్‌కు ఇరువైపులా సీసీరోడ్డు వేయాల్సి ఉంది. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఏప్రిల్ 9న పనులు ప్రారంభించారు. పనుల్లో జాప్యం నెలకొందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. డివైడర్ నుంచి 25 ఫీట్ల వరకు రోడ్డునానుకొని ఉన్నవారి సెట్ బ్యాక్ కోసం అధికారులు ఇంటి యజమానులకు నోటీసులిచ్చినా ఆలస్యం జరుగుతోంది. రోడ్డునానుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని సెస్ ఏఈ నగేశ్‌కుమార్‌కు నోటీసులు అందించినా ఇప్పటివరకు తొలగించలేదు. దాని పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ తొలగించాలని విద్యాధికారులకు గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసులందించినా.. డివైడర్‌కు ఓవైపు ఇళ్లు ఉండడంతో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని ఇంజినీరింగ్ అధికారి తెలిపారు. మరోవైపు పనుల్లో జాప్యం జరుగుతోంది. ఒకవైపు అసంపూర్తి పనులు జరగడంతో వాహనాల రాకపోకలు బంద్ అయ్యాయి. మరో దిక్కున వాహనాల రాకపోకలు జరుగుతుండడంతో రాకపోకలకు సాగించేందుకు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

త్వరగా చేపట్టాలి



నిత్యం రద్దీగా ఉండే రోడ్డు ఇది. ప్రజలకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. పనుల వేగవంతంలో అధికారులు చొరవ చూపాలి.
– ఒగ్గు నర్సయ్య, ఇల్లంతకుంట, మాజీ సర్పంచ్

త్వరలోనే పూర్తి చేస్తాం



పనులు డివైడర్‌కు ఓపక్క పూర్తయ్యాయి. మరోపక్క స్తంభాలు సరి చేయడం, డ్రైనేజీల నిర్మాణంతోపాటు వర్షాలతో జాప్యం నెలకొంది. త్వరలోనే పూర్తి చేస్తాం.
– రాజేశ్, పంచాయతీరాజ్ ఈఈ, ఇల్లంతకుంట

నోటీసులు అందించాం



డివైడర్ నుంచి 25 ఫీట్ల వరకు సెట్‌బ్యాక్ కోసం నోటీసులు ఇచ్చాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సెట్ బ్యాక్ అయ్యేలా చూస్తాం. ప్రజలు సహకరించాలి.
– చంద్రశేఖర్, ఇల్లంతకుంట, జీపీ కార్యదర్శి

వైఎస్సార్‌కు నివాళి


సిరిసిల్ల: గాంధీచౌక్‌లో వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


వేములవాడరూరల్: చెక్కపల్లి చౌరస్తా వద్ద ..


తంగళ్లపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు


గంభీరావుపేటలో..


బోయినపల్లిలో ..

సిరిసిల్ల: దివంగత నేత, మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిప్రదాత అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో మంగళవారం ఆయన వర్ధంతిని నిర్వహించారు. జిల్లా గ్రంథాల య చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీఎంగా ఉండగా.. సిరిసిల్లకు ఎంతో మేలు చేశారన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, పార్టీ నాయకులు ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, మ్యాన ప్రసాద్, సూర దేవరాజు, రాగుల రాములు, భీమవరం శ్రీనివాస్, గుండ్లపల్లి గౌతమ్, బొప్ప దేవయ్య, బూట్ల నవీన్‌కుమార్, కుడిక్యాల రవికుమార్, రాము, రాపెల్లి కల్యాణ,తదితరులు పాల్గొన్నారు.
సిరిసిల్ల టౌన్ : వైఎస్సార్‌కు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము ఘన నివాళి అర్పించారు. ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్‌కు వెళ్లి పూలమాల వేశారు. ఆయనతో పాటు జిల్లాకు చెందిన పలువురు నేతలు తరలివెళ్లారు.
గంభీరావుపేట: వైఎస్ వర్ధంతిని మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు అక్కపల్లి బాలయ్య, రాజనర్సు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, లచ్చయ్య, రాజుగౌడ్, గౌరీశంకర్, రాజశేఖర్, ప్రవీణ్, అజాం తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ వర్ధంతిని నిర్వహించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ సాబేరా బేగం, మండలశాఖ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు పాల్గొన్నారు.
ముస్తాబాద్: మండలకేంద్రంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, డీసీసీ కార్యదర్శి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, అనిత, దీటి నర్సింలు, రాజేశం, కొమురయ్య, ప్రశాంత్, నరేశ్, కొండల్‌రెడ్డి, సత్యం, భాను, బాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.
తంగళ్లపల్లి: మండలకేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు మచ్చ శ్రీనివాస్, మునిగెల రాజు, జలంధర్ రెడ్డి, ప్రశాంత్, రాజేశ్వర్ రావు, కరుణాకర్ గౌడ్, మధుకర్ (చోటు), తదితరులున్నారు.
ఇల్లంతకుంటలోని : ఇల్లంతకుంట పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, నాయకులు గుడిసె ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మామిడి సంజీవ్, రాజు, సురేందర్ రెడ్డి, చిట్టి ఆనంద రెడ్డి, ఒగ్గు రమేశ్, రామకృష్ణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.
వేములవాడరూరల్: వేములవాడ రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతిని నిర్వహించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు, నాయకులు బొడ్డు రాములు, పిట్టల వెంకటేశ్, ప్రవీణ్, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.
కోనరావుపేట: కోనరావుపేటలో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నిమ్మపల్లిలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నాగండ్ల భూమేశ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీమ్, వెంగల వెంకన్న, మాజీ ఎంపీటీసీ చారి, నాయకులు గోపాల్, మహేందర్, పాల్గొన్నారు.
బోయినపల్లి: మండలకేంద్రంలో వైఎస్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడగాని వెంకటేశ్, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, సంబ లక్ష్మిరాజం, ఏనుగుల కనుకయ్య, నాగుల వంశీ, నల్ల మోహన్, తదితరులు ఉన్నారు.
చందుర్తి: చందుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌గాంధీ బస్టాండ్ ఆవరణలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చింతపంటి రామస్వామి మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ నాగంకుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్, సనుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముష్కు ముకుందరెడ్డి, నాయకులు గొట్టే ప్రభాకర్, భీంరాజు కనుకరాజు, ఈసరి శ్రీనివాస్, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.
రుద్రంగి: మండలకేంద్రంలోని ఇందిరాచౌక్‌లో వైఎస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ మండల నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలకల తిరుపతి, నాయకులు ఎర్రం గగనరసయ్య, తర్రె లింగం, గండి నారాయణ, గంధం మనోజ్, పల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా తిప్పలు

ఇల్లంతకుంట: రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. మంగళవారం మండలకేంద్రంలో తెల్లవారుజాము నుంచే ఇల్లంతకుంటలో ఫర్టిలైజర్ షాపుల ముందు బారులుతీరారు. ప్యాక్స్ కార్యాలయం వద్ద రైతులకు తోపులాట జరగగా ఎస్సై అశోక్ యూరియా పంపిణీని కొద్దిసేపు నిలిపివేయించి మళ్లీ పంపిణీ చేయించారు. కూపన్లు పొందిన రైతులకు 675 యూరియా బస్తాలు పంపిణీ చేశామని వ్యవసాయ అధికారి సురేశ్ రెడ్డి తెలిపారు.

టీఎల్‌మేళా

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎల్‌మేళాను నిర్వహించారు. ఈ మేళాలో విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలి చిన పాఠశాలలను జిల్లాస్థాయికి ఎంపికచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషన్, ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


హాజరైన విద్యార్థినులు

సిరిసిల్ల క్రైం: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్పీ మహేశ్ బీ గితే అన్నారు. వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విద్యార్థులకు స్వాగతం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులకు లోన్ యాప్స్, క్రెడిట్ కార్డ్, మ్యాట్రి మోని, లాటరీ గిఫ్ట్, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, సోషల్ మీడియా తదితర మోసాలపై జిల్లా సైబర్ సెల్ టీం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, సైబర్ సెల్ ఆర్ఎస్ఐ జునైద్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

ఇల్లంతకుంట: వచ్చేనెల 3న ఒకరోజు సమ్మెలో పాల్గొనేందుకు మండల గ్రామ పంచాయతీల కార్మికులు మంగళవారం ఎంపీవో శ్రీనివాస్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అందించడంతో పాటు పలు సమస్యలపై నోటీసు అందజేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు వరుకోలు మల్లయ్య, ఉపాధ్యక్షుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్ట్‌లు పంపిణీ



గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నారాయణపూర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీషర్టులు పంపిణీ చేశారు. విన్కో గ్రాఫ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు, సుదర్శన్‌ల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకునూరి చంద్రశేఖర్, సేవా సంస్థ అధ్యక్షులు మోతె దేవిరెడ్డి, సుదర్శన్, బాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటాపోటీగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల నినాదాలు

చందుర్తి: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటాపోటీగా చందుర్తి బస్టాండ్ వద్ద నినాదాలు చేశారు. కాంగ్రెస్‌ను తరిమి కొడుదాం..కాళేశ్వరాన్ని కాపాడుకుందామంటూ బీఆర్‌ఎస్ నాయకులు నినాదాలు చేశారు. అదే ప్రాంతంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నాయకులు ముందుగానే వైఎస్సార్ చిత్రపటం ఏర్పాటు చేశారు. వారు అక్కడికి వెళ్లి అవినీతి అంతం ..కాంగ్రెస్ పంతం.. కాళేశ్వరంలో అవినీతిని ఎండగడుదామంటూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులను అక్కడనుంచి లాక్కెళ్లారు.

తప్పిన ప్రమాదం

సిరిసిల్ల అర్బన్ : వేములవాడ నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న హార్వెస్టర్ ట్రాక్టర్ నుంచి వరికోత కోసే కట్టర్ ఊడిపోయి కలెక్టరేట్ చౌరస్తా వద్ద రోడ్డుపై నిలిచింది. ఆ సమయంలో వెనుక వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు హార్వెస్టర్ కట్టర్‌ను లాక్కెళ్లి ట్రాక్టర్‌కు తగిలించారు. ట్రాక్టర్‌కు హార్వెస్టర్ కట్టర్‌ను తగిలించిన లాక్ ఊడిపోవడంతో ఇలా జరిగిందని డ్రైవర్ తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా


సిరిసిల్ల టౌన్: అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కోనరావుపేట: మల్కపేటలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఇల్లంతకుంటలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


చందుర్తిలో ధర్నా చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్/గంభీరావుపేట/వేములవాడ/ముస్తాబాద్/తంగళ్లపల్లి/చందుర్తి/కోనరావుపేట/రుద్రంగి/ఇల్లంతకుంట/వీర్నపల్లి: తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కారు దురుద్దేశంతోనే తప్పుడు రిపోర్టు తయారు చేయించిందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం సీబీఐ విచారణ కోరడంపై మంగళవారం సిరిసిల్లలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను రేవంత్‌రెడ్డి అమలు చేయలేక కేసీఆర్, బీఆర్‌ఎస్‌పై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, ఎండీ సత్తార్, కుంభాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేట మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. నాయకులు వెంకటస్వామిగౌడ్, కమలాకర్‌రెడ్డి, ఎగదండి స్వామి, నారాయణరావు, మల్లేశం, దయాకర్‌రావు, గంధ్యాడపు రాజు, శేఖర్‌గౌడ్, ధ్యానబోయిన రాజేందర్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో ధర్నా నిర్వహించారు. నిమ్మశెట్టి విజయ్, గోస్కుల రవి, రామతీర్థపు రాజు, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేశ్, శ్రీకాంత్‌గౌడ్, ప్రసాద్ రావు, కొండ కనకయ్య, ఎండి ఉమర్, వెంకట్‌రెడ్డి, ఆంజత్‌పాషా, నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, సతీశ్‌రెడ్డి, అనిల్, తదితరులు ఉన్నారు. ముస్తాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్‌కు కనువిప్పు కలగాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, సర్వర్, నర్సింహారెడ్డి, చెవుల మల్లేశ్, సంతోష్‌రావు, నల్లనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో మానేరు వంతెన వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు గనప శివజ్యోతి, వలకొండ వేణుగోపాల రావు, మాట్ల మధు, సీనియర్ నాయకులు జక్కుల నాగరాజు, జవహర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, భాస్కర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేట మండలం మల్కపేటలో ధర్నా నిర్వహించారు. బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, నాయకులు రమణారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అనిల్, రాజు, పాల్గొన్నారు. రుద్రంగిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. మాజీ ఎంపపీ గంగం స్వరూప మహేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు మడిశెట్టి ఆనందం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంటే రెడ్డి,యూత్ అధ్యక్షుడు కోడిగంటి శ్యామ్, తలారి నర్సయ్య,ఆకుల భూమక్క, ఎండీ బాబా, నగులపెల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు. వీర్నపల్లి మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చందుర్తి బస్టాండ్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకాను చేపట్టారు. రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు మరాఠి మల్లిక్, పోతురాజు తిరుపతి, లకావత్ చత్రులాల్, బైరగోని రమేశ్, కొండ లక్ష్మణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు పీసీ ఘోష్ కమిషన్ ప్రతులు, సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధ వేణు, నాయకులు కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వెంకన్న, జితేందర్ గౌడ్, గుండ ముత్తన్న, బిళ్లవేని పరుశురాం, కమటం రాములు, ఎండీ సాదుల్, బొల్లం వెంకటేశం, రవి గౌడ్, చందన్, రఘు, తదితరులున్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు


సిరిసిల్లటౌన్: వినాయకుడికి 150 రకాల నైవేద్యాలతో విద్యార్థుల పూజలు


ముస్తాబాద్‌లో పూజల్లో పాల్గొన్న మహిళలు


బోయినపల్లి : కృష్ణానగర్ గణపతి మండపంలో 51 రకాల నైవేద్యాలు

సిరిసిల్ల టౌన్/సిరిసిరిసిల్ల అర్బన్/వేములవాడ/వేములవాడ అర్బన్/ముస్తాబాద్/గంభీరావుపట/ఇల్లంతకుంట/కోనరావుపేట/బోయినపల్లి/తంగళ్లపల్లి/రుద్రంగి: జిల్లా కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించగా మంగళవారం 150 పదార్థాలతో మహా నైవేద్యంతో కొలిచారు. కరస్పాండెంట్ బుచ్చారావు, ఉపాధ్యాయుడు మహేందర్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణ పరిధిలోని 29వ వార్డులో వినాయక మండపం వద్ద సిరిసిల్ల యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ గెట్యాల శ్రీనివాస్, యూత్ క్లబ్ నాయకులు, పాల్గొన్నారు. వేములవాడ పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంకు ముందు ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో గణపతి హోమం నిర్వహించారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, న్యాయవాది కేశన్నగారి గోపికృష్ణ–శిరీష దంపతులు, మున్సిపల్ పరిధి నాంపల్లిలోని గొల్లపల్లెలో విజన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ మున్నూరు కాపు సంఘంలో, మార్కెట్ ఏరియా మండపంలో అన్నదానం చేశారు. గంభీరావుపేట మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. ఇల్లంతకుంట మండలకేంద్రంలోని విశ్వామిత్ర యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. బోయినపల్లి కృష్ణానగర్ గణపతి మండపంలో 51రకాల నైవేద్యాలను సమర్పించారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 36 రకాల నైవేద్యాలు సమర్పించారు. కనగర్తిలో ఫ్రెండ్స్ యూత్, దోస్తానా యూత్, శాలి వాహన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అ న్నదానం చేశారు.తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఓల్డ్ అడ్డా ఫ్రెండ్స్ వినాయక మండపంలో అన్నదా నం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై ఉపేంద్రా చారి, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. రుద్రంగి మండలకేంద్రంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్నదానాలు చేశారు.

యూరియా అమ్మకం కేంద్రం ప్రారంభం

రుద్రంగి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వీవో మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే యూరియా అమ్మక కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి వీవో సిబ్బంది కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఏపీఎం లింగగౌడ్, సీసీలు వెంకటలక్ష్మి, నెనర్ల పర్శరాములు, వివో మహిళా సంఘాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

కోనరావుపేట: మండలంలోని గోవిందరావుపేట (బావుసాయిపేట)కు చెందిన భుక్యా రాజు రెండునెలల క్రితం సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి మంగళవారం బాధితుడికి అప్పగించారు.